







- రైతు పొలంలో విత్తనాలను చల్లుతుంటే, విత్తనాలను **మట్టిపాలు** చేస్తున్నాడని అనగలమా?
  మనం ఈశ్వరునికి 'శరణాగతి' చెందితే సర్వమును **పోగొట్టుకున్నామని** అనగలమా?.

- నేను (వ్యక్తి) అస్సలు **లేనే లేను** కాబట్టి., నాకు బంధం లేదు, మోక్షం లేదు.
  నేను (ఆత్మ) మాత్రమే **ఉన్నాను** కాబట్టి., నాకు బంధమూ లేదు, మోక్షమూ లేదు.

- కాల త్రయంలో '**వర్తమానం**' లేకపోతే ... భూత, భవిష్యత్తులు ఎలా ఉండవో,
  పురుష త్రయంలో '**నేను**' లేకపోతే ... నీవు, వాడు లు కూడా ఉండవు.

- బట్టను గమనిస్తారే గాని, మూల పదార్థమైన **ప్రత్తిని** గమనించరు.
  నామరూపాలను చూస్తారే గాని, దాని వెనక ఉన్న **చైతన్యాన్ని** గమనించరు.

- ఇతరుల దృష్టిలో తానేమి? అనేది కాదు, **తన దృష్టిలో** తానేమి? అని ఉండాలి.
  కావలసింది Public Voting కాదు, కావలసింది Conscience Voting. (**మనస్సాక్షి**)

- ఇది కాదు - ఇది కాదు అని అన్నింటిని **తోసివేయడం** 'సాధన'.
  ఇది కూడా - ఇది కూడా అని అన్నింటిని **కలుపుకోవడం** 'సిద్ధి'.

- నాడు కుమారస్వామిలా ప్రపంచమంతా **తిరిగి** ధ్యాన ప్రచారం చేస్తే,
  నేడు గణపతి స్వామిలా **ఇంట్లో ఉండే** ధ్యాన ప్రచారం చేస్తున్నారు..